ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది:25.05.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన - NDA పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో - సుపరిపాలన అంశంపై - మేధోమథన సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది
2. ఉగ్రవాదం పట్ల - భారత్ వైఖరి తెలియజెప్పేందుకు - అఖిల పక్ష ప్రతినిధి బృందాల విదేశీ పర్యటనలు కొనసాగుతున్నాయి.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా - నిన్న రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో - ఢిల్లీ క్యాపిటల్స్ - పంజాబ్ కింగ్స్ పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

-----------------------

**NDA-GOVERNANCE**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన - ఈరోజు న్యూఢిల్లీలో NDA పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో సుపరిపాలన అంశంపై మేధోమథన సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారు.

NDA పాలిత రాష్ట్రాలకు చెందిన 20 మంది ముఖ్యమంత్రులు, 18 మంది ఉప ముఖ్యమంత్రులు ఈరోజు ఢిల్లీలో సుపరిపాలన అంశాలపై చర్చిస్తారు. ఈ సమావేశంలో రెండు తీర్మానాలు కూడా ఆమోదిస్తారు. మొదటి తీర్మానంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు - భారత రక్షణ దళాలను, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని అభినందిస్తారు. మరొక తీర్మానంలో తదుపరి జనాభా లెక్కింపులో - కుల గణన చేపట్టాలని - కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపుతారు. ఎన్డీఏ ప్రభుత్వ తొలి వార్షికోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్దం పూర్తి, అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన 50వ లోక్‌తంత్ర హత్య దివస్ వంటి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

**NSD**

---------------------

**ALL PARTY DELEGATION**

ఉగ్రవాదం పట్ల భారత్ దృఢమైన వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజెప్పేందుకు అఖిల పక్ష ఎంపీలు చేస్తున్న పర్యటనలో భాగంగా - జెడి(యు) ఎంపి సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందం నిన్న సాయంత్రం దక్షిణ కొరియాలోని సియోల్‌కు చేరుకుంది. ఈ బృందం చేస్తున్న మూడు రోజుల పర్యటనలో – ఉగ్రవాదంపై - దక్షిణ కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, జాతీయ అసెంబ్లీ ప్రముఖులు, మేధావులు, సీనియర్ మీడియా ప్రతినిధులతో చర్చిస్తారు.

డిఎంకె ఎంపి కనిమొళి నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి బృందం రష్యాలోని మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి - పాకిస్తాన్ నుండి భారత భూభాగంలోకి చొరబడిన ఉగ్రవాదులు చేశారని కనిమొళి చెప్పారు. దాడికి బాధ్యత వహించిన ఉగ్రవాద సంస్థను ఐక్యరాజ్యసమితి

భద్రతా మండలిలో పాకిస్తాన్ కాపాడిందని ఆమె అన్నారు. భారత్ బాధ్యతాయుతంగా స్పందించి, పౌరులపై ప్రభావం పడకుండా చూసిందని కనిమొళి చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని తెలియజేప్పేందుకు ప్రతినిధి బృందానికి ఒక గొప్ప అవకాశం లభించిందని డిఎంకె ఎంపి అన్నారు.

శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం - UAE దేశ పర్యటన ముగించుకుని కాంగో చేరుకుంది. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ కి మద్దతు ఇచ్చినందుకు UAE కి - ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది.

బైజయంత్ పాండా నేతృత్వంలోని ప్రతినిధి బృందం బహ్రెయిన్‌కు చేరుకుంది. వారికి బహ్రెయిన్‌లోని భారత రాయబారి స్వాగతం పలికారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రతినిధి బృందం తెలియజేస్తుంది.

BJP ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని ఏడవ ప్రతినిధి బృందం ఈరోజు UK, ఫ్రాన్స్, జర్మనీ, EU, ఇటలీ, డెన్మార్క్ లకు బయలుదేరుతుంది.

**NSD**

----------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------------

**PM NITI AYOG**

ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక గమ్యాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరచాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. నిన్న న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ పాలకమండలి పదవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన వన్ స్టేట్ వన్ గ్లోబల్ డెస్టినేషన్ వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి అని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే నగరాలను రూపొందించాలని అంటూ మోదీ భారత్ లో పట్టణీకరణ వేగంగా సాగుతుందని కార్మిక శక్తిలో మరింతగా మహిళలకు భాగస్వామ్యం కల్పించాలని పిలుపునిచ్చారు. మహిళలను కార్మిక శక్తిలో సగౌరవంగా పాత్ర కల్పించే విధంగా చట్టాలు విధానాలను రూపొందించాలని కూడా ఆయన అన్నారు.

**NSD**

---------------------

**CM**

ఉగ్రవాదం పై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పూర్తి మద్దతు ఇస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఢిల్లీలో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో మాట్లాడుతూ ఆయన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని వ్యతిరేకించడంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఒకనాడు ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు స్పష్టతను మరొకసారి చూపవలసిన సమయం వచ్చిందని అన్నారు. భారత్ అనేది రాష్ట్రాలతో కూడిన ఒక సమైక్య దేశం అని అంటూ అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల సమగ్ర సుస్థిర అభివృద్ధి ద్వారా మాత్రమే వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకోగలమని ఆయన అన్నారు. జాతి ప్రగతి ప్రతి రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధితో సన్నిహితంగా ముడిపడి ఉందని అందువల్ల వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు మద్దతు ఇచ్చి అక్కడ ఉన్న అవకాశాలను సమర్థవతంగా ఉపయోగించుకోవాలని రేవంత్ రెడ్డి చెప్పారు.

**DESK**

-------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

---------------------

**IPL CRICKET**

ఐపీఎల్ టీ-20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ - పంజాబ్ కింగ్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది, లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 19.3 ఓవర్లలలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. ఇప్పటికే ప్లేఆఫ్ కు చేరుకున్న పంజాబ్ కింగ్స్, రేపు ముంబై ఇండియన్స్ తో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో తలపడుతుంది.

కాగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మరొక మ్యాచ్ లో సన్‌రైజర్స్

హైదరాబాద్ - కోల్‌కతా నైట్ రైడర్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

----------------------

**WEATHER**

నైరుతి రుతుపవనాలు నిన్న కేరళ చేరుకున్నాయి. జూన్ 1వ తేదీ సాధారణంగా ఆశించే తేదీ కాగా, గత 16 ఏళ్లలో ఇంత ముందుగా నైరుతి రుతు పవనాలు రావడం ఇదే మొదటిసారి అని - భారత వాతావరణ శాఖ తెలియజేసింది. 2009లో చివరిసారిగా ఇంత త్వరగా వర్షాకాలం వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

ఢిల్లీలో నిన్న రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో అనేక ప్రాంతాలలో చెట్లు విరిగిపడటం, నీరు నిలిచిపోవడం వల్ల - వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. భారత వాతావరణ శాఖ ఢిల్లీలో రెడ్ అలర్ట్ జారీ చేసిన కొన్ని గంటల తర్వాత వర్షం కురిసింది.

**DESK**

-------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**SHUKLA** **MP-I**
**25.05.2025**

**ALL PARTY DELEGATION**

The all-party Parliamentary delegation led by JD(U) MP Sanjay Jha reached Seoul, South Korea yesterday evening from Tokyo as part of India’s outreach with countries in the region on the significance of Operation Sindoor. This three day visit will strengthen ongoing efforts to further India’s principled and resolute stance of zero tolerance against terrorism in all its forms and manifestation. During the course of their visit, the delegation will engage with senior officials of South Korea's Ministry of Foreign Affairs, dignitaries from the National Assembly of South Korea and senior representatives from prominent think tanks and media.

The all-party delegation led by DMK MP Kanimozhi addressed a joint press conference at Indian Embassy in Moscow, Russia. Ms Kanimozhi strongly put forth that the Pahalgam terror attack was done by terrorists who had infiltrated Indian territory from Pakistan. She said that the terror organization that claimed responsibility for the attack was protected by Pakistan in the United Nations Security Council. She further emphasized that India responded responsibly and ensured that no civilians were affected. The DMK MP added that the delegation got a great opportunity to explain the stand of India. The delegation also interacted with Russian journalists and media personalities representing TASS, Kommersant, Vedomosti, RBC, Izvestia, RIA Novosti, RT and Sputnik, among others.

The high level delegation to UAE led by Shiv Sena MP Shrikant Shinde concluded their visit to the nation and has reached Congo. Before leaving, the delegation extended gratitude to the UAE leadership for their unwavering support to India in the fight against terrorism. On the other hand, the Baijayant Panda led delegation reached Bahrain. They were received by India’s Ambassador to Bahrain, who also briefed them. During their engagements, the delegation will highlight India’s stand against cross-border terrorism.

The seventh delegation led by BJP MP Ravi Shankar Prasad will leave for UK, France, Germany, EU, Italy and Denmark today.

**CB/Suparna/Aman/0504**

**SHUKLA** **MP-I**
**25.05.2025**

**NDA-GOVERNANCE**

Chief Ministers and Deputy Chief Ministers of National Democratic Alliance (NDA) ruled states will be participating in a day-long brainstorming session on good governance issues in the national capital today. Our Correspondent reports, Prime Minister Narendra Modi will preside over the meeting and BJP President Jagat Prakash Nadda, Home Minister Amit Shah, and Defence Minister Rajnath Singh will also participate in the deliberations.

**V/C-SAKLEN(GNR MAIL)**

***20 Chief Ministers and 18 Deputy Chief Ministers belonging to all 20 NDA ruled governments will discuss good governance issues in Delhi today. This meeting organised by the BJP's Good Governance Department, will also pass two resolutions. In the first resolution they will congratulate Indian defence forces and Prime Minister Narendra Modi for the success of Operation Sindoor and in another resolution they will congratulate Central Government for its decision to conduct caste enumeration at the time of ensuing Census. Leaders at this conclave will also discuss the best practices by different NDA state governments. Respective State Chief Ministers will be making presentations on their initiatives. Meeting will also deliberate upon forthcoming events including first anniversary of NDA Govt, Completion of a Decade of International Yoga Day and 50th Loktantra Hatya Diwas which is 50th anniversary of Imposition of Emergency. Saklen Akhtar for Akashvani News, Delhi***

**CB/SAKLEN/0400**

**PM-NITI AAYOG**:

Prime Minister Narendra Modi has asked states to develop at least one tourist destination per State at par with global standards and by providing all facilities and infrastructure. Chairing the tenth Governing Council Meeting of NITI Aayog in New Delhi today, the Prime Minister emphasized on One State: One Global Destination saying that this would also lead to development of the neighbouring cities as tourist places. Stressing on the need to work towards future ready cities, PM Modi said that India is getting rapidly urbanized. PM Modi further urged all to work towards inclusion of

women in workforce. He said, laws and policies should be made so that women can be respectfully integrated in the workforce

**WEATHER**:

The southwest monsoon has arrived in Kerala today, eight days ahead of its scheduled date of 1st June, marking the earliest onset in the last 16 years. India Meteorological Department has said this is the earliest date of monsoon onset over Kerala after the year 2009.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM today. It will be the 122nd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CM**:

Telangana Chief Minister Revanth Reddy reiterated that the state government fully supports the central government in the fight against terrorism. In his speech at the NITI Aayog Governing Council meeting held in Delhi, he emphasized the need to carry forward the leadership qualities and clarity of purpose once demonstrated by Former Prime Minister Indira Gandhi in opposing terrorism sponsored by Pakistan. He highlighted that India is a union of states and that a developed India can only be realized through the integrated and sustainable development of all states and Union Territories. He stated that the nation’s progress is closely linked with the development of each individual state and Union Territory, and therefore, it

is essential to support rapidly developing regions and utilize their potential effectively. Representing Telangana and its people, Revanth Reddy announced the launch of the state’s development initiative under the slogan Telangana Rising 2047, aligning with the vision of a developed India. He expressed Telangana’s commitment to achieving the goal of becoming the leading state in the country in terms of GSDP, aiming to reach the $1 trillion mark within the next ten years**.**

## IPL CRICKET

In IPL T-20 Cricket, Delhi Capitals ended their campaign on a high with a commanding six-wicket win over Punjab Kings at the Sawai Mansingh Stadium in Jaipur last night. After being invited to bat first, Punjab Kings made 206 for 8 in stipulated 20 overs, with skipper Shreyas Iyer's half-century. For Delhi, Mustafizur Rahman bagged 3 wickets, while Vipraj Nigam and Kuldeep Yadav each picked up 2 wickets. Chasing a stiff target of 208, Delhi Capitals crossed the winning mark in the final over as the top order played sensitively followed by Sameer Rizvi's sensational maiden half-century. Rizvi was also adjudged Player of the Match. Irrespective of the win, Delhi bowed out of the tournament, while Punjab Kings who already assured of a playoff berth, will now eye a Top 2 finish in their final league match against Mumbai Indians tomorrow.

Today in the fixtures, hosts Gujarat Titans will face Chennai Super Kings at the Narendra Modi Stadium in Ahmedabad from 03:30 PM, followed by another clash between Sunrisers Hyderabad and Kolkata Knight Riders at the Arun Jaitley Stadium in Delhi from 07:30 PM.